**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ : 08.01.2026** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్స్ పై సమగ్ర నివేదిక తమకు అందించాలని హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్ ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయిన సందర్భంలో కోరారు.
2. కృత్రిమ మేధ సాంకేతికతలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ నిలుస్తోందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.
3. తెలంగాణలో దశల వారీగా విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్లు ఈరోజు ఢిల్లీలో జరిగిన రవాణా మంత్రుల వార్షిక సమావేశంలో పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించినా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

.....................................................................

సమావేశం

హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్ ఈ రోజు హైదరాబాద్ లో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకు వస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు రానున్నట్లు కూడా రేవంత్

రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఐటిఐ లను ఏటీసీ లు గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు సంబంధించిన సమగ్ర నివేదిక ను తమకు అందించాలని హిమాచల్ ప్రదేశ్ మంత్రి రోహిత్ కుమార్ కోరారు.

జీఎస్

**శ్రీధర్ బాబు**

కృత్రిమ మేథ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రోజు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ (Aiden AI) ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించి మాట్లాడుతూ... రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు తెలంగాణా వైపు చూస్తున్నాయని తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

జీఎస్

**పొన్నం**

తెలంగాణలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్టు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన ఈ రోజు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రుల వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈవీ పాలసీ అమలు చేశాక విద్యుత్ వాహనాలు 2 లక్షల 58 వేల 325కు పెరిగినట్టు చెప్పారు. పాత వాహనాలను స్క్రాప్ చేస్తే.. ట్యాక్స్ తగ్గింపు, పెనాల్టీ రద్దు వంటి ప్రోత్సాహకాలను ప్రకటించామన్నారు. వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను కఠినతరం చేశామని ఆ ప్రక్రియలో భాగంగా 37 ఆటోమేటెట్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

డెస్క్

**తుమ్మల**

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల అమ్మకాలను అరికట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ రోజు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని HT పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టిపై చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నాయన్నారు. కొందరు దళారులు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ నుంచి తీసుకొచ్చి తెలంగాణ  రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు.

డెస్క్

**జూపల్లి**

అక్రమ మద్యం, మాదకద్రవ్యాల కట్టడిలో అబ్కారీ అధికారులది కీలక పాత్ర అని, నిర్దేశిత లక్ష్యాలను వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ రోజు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి  మాట్లాడుతూ.. అక్రమ మద్యం, మాదకద్రవ్యాల రవాణాను సమర్ధవంతంగా అరికట్టడమే అధికారుల ప్రథమ కర్తవ్యం అన్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం సోదాలు నిర్వహిస్తూ, నిబంధనల ఉల్లంఘునలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జీఎస్

**బండి సంజయ్**

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కేంద్ర ప్రభుత్వం అనేకసార్లు హెచ్చరించినా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం, పట్టించుకోలేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్ లో ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో 811 టిఎంసిల కృష్ణా జలాలు ఉంటే 200 TMC ల నీటిని వాడుకున్న సందర్భాలు కూడా లేవని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రాజెక్టుల జాబితాలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు లేదని అలాంటప్పుడు జాతీయ హోదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. 30వేల కోట్ల రూపాయలతో పూర్తయ్యే ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్ట్ ను కాకుండా లక్షన్నర కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని అన్నారు.

పిటిసి, కరీంనగర్

**రోడ్డు భద్రత :**

దేశంలో ప్రతి సెకనుకు ఒక ప్రమాదం జరుగుతుందని భద్రతా నియమాలు పాటిస్తే చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి.. వాకిటి శ్రీహరి అన్నారు నారాయణపేట జిల్లా కేంద్రంలో జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు...

**Byte : మంత్రి వాకిటి శ్రీహరి**

Mahabubnagar

**రేవంత్**

జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రప్రభుత్వం మార్చడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఈ రోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ

సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు సమంజసంగా లేకుంటే నిరసన తెలుపుతామన్నారు.

**బైట్.......**

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

జీఎస్

**స్పెషల్ బస్సు – ట్రైన్స్**

సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని 6 వేల 431 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ తెలియజేసింది. ఈనెల 9, 10, 12, 13 తేదీల్లో నాలుగురోజుల పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేశామని, ఆ మేరకు ప్రత్యేక బస్సులు నడిపిస్తామని అధికారులు తెలిపారు. అదేవిధంగా తిరుగుప్రయాణంలో 18, 19 తేదీల్లో రద్దీకి తగిన ఏర్పాట్లు చేశామని ఆర్టీసి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

మరో వైపు దక్షిణ మధ్య రైల్వే కూడా సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్ నుంచి సిర్పూర్‌కాగజ్‌నగర్‌కు రేపు, ఎల్లుండి రెండు ప్రత్యేక రైళ్లు బయల్దేరుతాయి. కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు 9, 18 తేదీల్లో రెండు ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. చర్లపల్లి నుంచి అనకాపల్లికి, విజయ వాడకు కూడా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

DESK

జువైనల్

18 ఏళ్ల లోపు పిల్లలకు సంబంధించిన కేసులు నాలుగు నెలల్లో జువైనల్ కోర్టులు పరిష్కరిస్తాయని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్రకళ అన్నారు.

**బైట్ .........**

PTC Mulugu Dist

**భద్రత**

రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు.

**గరిమ అగర్వాల్ బైట్ ........**

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా